క్లుప్తంగా

17న సెమినార్

సూర్యాపేట అర్బన్ : తెలంగాణ సాయుధ పోరాటం– వాస్తవాలు– వక్రీకరణ అనే అంశంపై సెప్టెంబర్ 17న జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సెమినార్‌ను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని ఎంవీఎన్ భవన్‌లో జరిగిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 17న జరిగే సభకు సీపీఎం జాతీయ అగ్ర నాయకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నారని తెలిపారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

ముగ్గురు ఏఆర్ కానిస్టేబుళ్లకు ఉద్యోగోన్నతి


కానిస్టేబుళ్లను అభినందిస్తున్న ఎస్పీ

సూర్యాపేటటౌన్ : ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో కానిస్టేబుల్స్‌గా పని చేస్తున్న కె.వీరబాబు, కె.మహేష్, బి.జానయ్య హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. ప్రమోషన్ పొందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుల్స్‌కు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ ఉత్తర్వులు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఉద్యోగులకు ప్రమోషన్‌తోపాటు బాధ్యతలు పెరుగుతాయని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని తెలిపారు. పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నరసింహాచారి, పోలీస్ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి పాటుపడాలి


మాట్లాడుతున్న దరూరి నరసింహాచార్యులు

సూర్యాపేట : విద్యార్థులు వ్యక్తిగత అభివృద్ధితోపాటు దేశాభివృద్ధికి పాటుపడాలని రిటైర్డ్ జడ్జి దరూరి నరసింహాచార్యులు కోరారు. వివేక ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిగౌతమి జూనియర్ కాలేజీలో నిర్వహించిన ప్రతిభావంతుల అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జ్ఞాన సముపార్జనకు కృషి చేసిన వారిని అభినందించి, ప్రోత్సహిస్తూ.. మెరుగైన సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందిస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి వంటి సేవకులను సమాజం ఎప్పుడూ గుర్తిస్తూనే ఉంటుందని తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారం పవిత్ర, ఓయూ నుంచి కెమిస్ట్రీలో డాక్టరేట్ పొందిన దుర్గంపూడి శివలీల, అబాకస్ జాతీయస్థాయి పోటీలలో ద్వితీయ స్థానం పొందిన చిలక శ్రేష్ఠ, ఆన్‌లైన్ క్విజ్ పోటీలో విజేతగా నిలిచి ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న నంద్యాల అనన్య, తదితరులను అభినందించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జె.శశిధర్, అడ్వకేట్ తల్లమల్ల హస్సేన్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తీకుళ్ల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు శేరి శ్రీనివాస్ రెడ్డి, సాయి గౌతమి ప్రిన్సిపాల్ లక్ష్మయ్య గౌడ్, భగవాన్, ఉపేందర్ రెడ్డి, సుధీర్, నాతాల మన్మథరెడ్డి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి


వాగు వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

తుంగతుర్తి : సంగెం– కోడూరు మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికులతో కలిసి వాగు వద్ద సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. సంగెం– కోడూరు వాగుపై సంవత్సరం కింద ప్రారంభించిన వంతెన నిర్మాణం పనులు ఇంకా పూర్తికావడంలేదని అన్నారు. దీంతో స్థానిక ప్రజలతోపాటు చుట్టుపక్క గ్రామాల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జటంగి లింగయ్య, కలకొట్ల రాజు, మిడిదొడ్డి అనిల్, ధూబని శ్రీశైలం, జటంగి గొల్ల భద్రయ్య, రాములు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ శిబిరం

అర్వపల్లి : క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్ కోరారు. కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కొందరికి వైద్య పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో టీబీ నివారణ నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, ఎల్‌టీ చొక్కయ్య, హెల్త్ అసిస్టెంట్ గిరిజ, ఆశా కార్యకర్త జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిత్రాలే.. పాఠాలు


సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో తరగతి గది గోడలపై బొమ్మలు




సీతారాంపురంలోని ప్రాథమిక పాఠశాలలో తరగతి గది గోడలపై వేసిన చిత్రాలు

- పలు పాఠశాలల్లో గోడలపై బొమ్మలు
- విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా ఏర్పాటు

పెన్‌పహాడ్ : విద్యార్థులకు గోడలపై వేసిన చిత్రాలే పాఠాలు అవుతున్నాయి. ఉపాధ్యాయులు బోధించడం కంటే, చూసి నేర్చుకోవడం పిల్లలకు సులభం. ఈ ఆలోచనతోనే మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గదుల గోడలపై బొమ్మలు వేయించారు. మండలంలో ఉన్న 29 గ్రామాల్లో 40 ప్రాథమిక పాఠశాలలు, 4 ప్రాథమికోన్నత పాఠశాలలు, 8 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 2,806 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉపాధ్యాయులు, దాతల సహకారంతో కొన్ని పాఠశాలల్లో తరగతి గదుల గోడలపై పాఠాలను చిత్రాల రూపంలో వేశారు. సింగారెడ్డిపాలెం, అనంతారం, మాచారం, సీతారాంపురం, అనాజీపురం, చీదెళ్ల, లింగాల వంటి పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి అన్ని తరగతుల పిల్లల కోసం బొమ్మలు వేశారు. ఇందులో జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం, గణితంతో పాటు సాధారణ చిత్రాలు కూడా ఉన్నాయి. భారతదేశం, తెలంగాణ పటాలు, జాతీయ, రాష్ట్ర పక్షులు, అడవి జంతువులు, పిల్లలు ఆడుకునే చిత్రాలను కూడా గీశారు. పుస్తకాల కంటే గోడలపై ఉన్న బొమ్మలు చూసి పాఠాలు సులభంగా అర్థం చేసుకుంటున్నామని విద్యార్థులు చెబుతున్నారు.

పిల్లలకు అర్థమయ్యేలా..

ఉపాధ్యాయులు, దాతల సహకారంతో పాఠశాలలోని తరగతి గదుల గోడలపై బొమ్మలు వేయించాం. చిన్నపిల్లలు ఈ బొమ్మలను చూసి పాఠాలు సులభంగా నేర్చుకుంటున్నారు. అంతేకాకుండా, ఇవి సాధారణ జ్ఞానాన్ని పెంపొందించడానికి కూడా ఎంతో ఉపయోగపడుతున్నాయి.

– బి. నరేందర్, హెచ్‌ఎం, సింగారెడ్డిపాలెం

ఐక్యంగా ఉంటూ ముందుకెళ్లాలి

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : వ్యాపారస్తులు ఐక్యంగా ఉంటూ ముందుకెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట బులియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తోడ్పాటుగా ఉండాలన్నారు. కార్పొరేట్ శక్తుల మూలంగా చిన్న వ్యాపారులు చిన్నాభిన్నమవుతున్నారని, ప్రజలు స్థానికంగా ఉన్న వ్యాపారులను ఆదరించాలని తెలిపారు. అనంతరం సూర్యాపేట బులియన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అంతటి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారి బుర్లె మధుసూదన్, గౌరవ అధ్యక్షులు గుణగంటి రాములు, అంతటి రాములు, సలహాదారులు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వూర రాంమూర్తి, పెరుమాళ్ల అన్నపూర్ణ, బూర బాల సైదులు, ఉప్పల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల నిరసన


నిరసన తెలుపుతున్న ఆర్టీసీ కార్మికులు

భానుపురి : ఆర్టీసీని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక డిపో ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆర్టీసీ సంస్థను, కార్మికులను కాపాడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. విద్యుత్ బస్సులను కార్పొరేట్లకు అప్పగించడం వల్ల కార్పొరేటర్లకే లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష, కార్యదర్శులు డి.రవి, వి.లక్ష్మయ్య, రాజయ్య, నాగమల్లు, రమేష్, పిచ్చయ్య, వెంకన్న, యాకమ్మ, సంధ్యా, సైదమ్మ, రాజేశ్వరి, ధనలక్ష్మి, స్వరూప, లక్ష్మి, ఉపేందర్, భాస్కర్, శ్రీనివాస్, మహేష్, జీవీడీ రావు, శ్రీనివాస్, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1800 కోట్లతో అభివృద్ధి పనులు


ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

- ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.1800 కోట్లతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే సామేల్ తెలిపారు. లోయపల్లి, సూర్యానాయక్‌తండా, కోమటిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ విడత 3,500 ఇళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలుపొందడానికి పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, దాసరి సోమయ్య, శిగ నసీర్‌గౌడ్, పి.సతీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పాలాభిషేకం

సూర్యాపేట : పట్టణంలోని కుడకుడ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు, మార్కండేయ పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టకోల సతీష్ కుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోట వీరయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏలె ప్రభాకర్, తలిశెట్టి శ్రీనివాస్, మిట్టకోల మధుబాబు, వరకాల శ్రీనివాస్, మిట్టకోల రవి, కదారి శ్రీనివాస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

నాగారం : 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి నాగారంలో పదవ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని మాజీ సింగిల్ విండో చైర్మన్ గుంటకండ్ల ముకుందారెడ్డి కోరారు. శుక్రవారం ఎంఈఓ వాసం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. మండలంలో ఆరు జెడ్పీహెచ్‌ఎస్, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పది పరీక్షలు రాసేందుకు తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, తిరుమలగిరి మండలాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.

యూరియా కోసం రైతుల వెతలు


వట్టిఖమ్మంపహాడ్‌లో పీఏసీఎస్ ఎదుట యూరియా కోసం గుమిగూడిన రైతులు

చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లోని పీఏసీఎస్ కార్యాలయానికి శుక్రవారం యూరియా రావడంతో రైతులు ఉదయం నుంచి పడిగాపులు కాశారు. సాయంత్రం వరకు పీఏసీఎస్ కార్యాలయం వద్దే నిరీక్షించారు. అధికారులు ఒక్కొక్కరికి 2బస్తాల యూరియా పంపిణీ చేశారు. కానీ కొంతమందికి యూరియా దొరకకపోవడంతో వ్యవసాయ అధికారితో వాగ్వాదానికి దిగారు. యూరియాను అక్రమంగా ట్రాక్టర్లలో తరలిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక యువకులు ట్రాక్టర్ల ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారింది. ఈ విషయమై మండల వ్యవసాయ అధి కారి బి.వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ సీఈఓ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. పీఏసీఎస్‌లో పనిచేసే 10 మంది హమాలీలు తమ పొలాల కోసం పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు తీసుకువచ్చి వేలిముద్ర వేసి, సాయంత్రం యూరియాను ఇంటికి ట్రాక్టర్లలో తీసుకెళ్తుండగా కొందరు ఫొటో తీసి షేర్ చేశారని పేర్కొన్నారు. యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని, అందరికీ సీరియల్ ప్రకారం అందిస్తున్నామని తెలిపారు.

యూరియా కొరతను నివారించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరతను నివారించాలని సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఎరువులు, యూరియా లభించక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఖమ్మంపాటి అంతయ్య, రాజలింగయ్య, పొదిల లింగయ్య, సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మమత

చివ్వెంల : విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా కోర్టు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమత అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వినాలని, బాల బాలికలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్‌నంబర్ 1098కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, ఉపాధ్యక్షుడు గుంటూరు మధు, డిఫెన్స్ కౌన్సిల్స్ బొల్లెద్దు వెంకటరత్నం, బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, పెండెం వాణి, న్యాయవాదులు రంజిత్ కుమార్, కట్ట సుధాకర్, హెచ్‌ఎం ఆంథ్రయ్య పాల్గొన్నారు.

లక్ష్యంతో చదువుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ అధికారి షేక్ మీరా అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలలకు చట్టాలు – బాధ్యతలు, వారి ప్రవర్తనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలోనే ఆలోచన విధానంలో మార్పు రావాలన్నారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే విధంగా చదువుకుని.. సమాజానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల అధికారి శ్రీలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ జె.వెంకటేశ్వర్లు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం


నూతనకల్‌లో లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందజేస్తోందని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రేషన్‌కార్డులు, ఇళ్లు ఇవ్వడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అడ్డి కేశవులు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..

నూతనకల్ : అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లయితే బిల్లులు సకాలంలో అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహేశ్వరం చంద్రకళ, నకిరేకంటి మధు, భూరెడ్డి సంజీవరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, చురుకంటి చంద్రారెడ్డి, నకిరేకంటి వెంకన్న, పసుల అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు

అర్వపల్లి : ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉందని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దండుగుల యల్లయ్య, జిల్లా ఉత్తమ హెచ్‌ఎం కుంభం ప్రభాకర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు జి.ఇందిర, భూపతి స్వరూపరాణి, శ్రీహరిలను శుక్రవారం జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్, పీఎస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ కుంభం వెంకటరమణ, సామాజిక కార్యకర్త బింగి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ హెచ్‌ఎంకు సన్మానం..

అర్వపల్లి : తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, ఎంఎన్‌ఓ కుంభం ప్రభాకర్ జిల్లా ఉత్తమ అవార్డు పొందడంతో ఆ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సన్మానించారు. అలాగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లింగమ్మ, ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, రాములు, శోభ, మల్లికార్జున్, విజిత, శేఖర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల ఉత్తమ ఉపాధ్యాయులను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, నాగారం మండల విద్యాధికారి వి.ప్రభాకర్, ఉపాధ్యాయులు దామర శ్రీనివాసులు, అశోక్ రెడ్డి, జి.అశోక్, తదితరులు పాల్గొన్నారు.


జాజిరెడ్డిగూడెం పీఎస్‌లో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ బాలునాయక్


తిరుమలగిరి : జెడ్పీ ఉన్నత పాఠశాలలో సన్మానం పొందుతున్న ఉత్తమ ఉపాధ్యాయులు

దేశం గర్వించదగ్గ నేత సీతారాం ఏచూరి


సూర్యాపేట అర్బన్ : ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


సూర్యాపేట అర్బన్ : సుందరయ్య నగర్‌లో..


చివ్వెంల : కుడకుడలో..

సూర్యాపేట అర్బన్ : సీపీఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎలుగూరి గోవింద్, సీపీఎం వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కృష్ణ టాకీస్ ఏరియాలో సీపీఎం ఆధ్వర్యంలో ఏచూరి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి, మామిడి పుల్లయ్య, కప్పల సత్యం, వట్టి ఎర్రయ్య, మామిడి సుందరయ్య, పిట్టల రాణి, మాదగోని మల్లేష్, రాచూరి జానకిరాములు పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించిన వ్యక్తి

మతోన్మాద, కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించిన వ్యక్తి సీతారాం ఏచూరి అని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. శుక్రవారం సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సుందరయ్య నగర్, అంబేద్కర్ నగర్‌లలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టూ టౌన్ కార్యదర్శి పెండిగ నాగమణి, టూటౌన్ కమిటీ సభ్యులు బతుల వెంకన్న, ముకర్ల వెంకన్న, ఉయ్యాల నగేష్, కంచగట్ల శ్రీనివాస్, శ్రీనివాస్, సభ్యులు అమత, సైదమ్మ, రాములమ్మ, వెంకన్న, వాలి, లింగమ్మ, కనకమ్మ పాల్గొన్నారు.

చివ్వెంల : కుడకుడ, కోమటికుంట గ్రామాల్లో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిండిగ నాగమణి, ఉయ్యాల నగేష్, కంచుగట్ల శ్రీనివాస్, రాములమ్మ, లక్ష్మమ్మ, నాగమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కిందిస్థాయి నుంచి పార్టీ అత్యున్నత పదవిని అలంకరించిన సీతారాం ఏచూరి జీవితం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని సీపీఎం మండల కార్యదర్శి అవిరె అప్పయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏపూరు గ్రామంలోని అమర వీరుల స్మారక భవనలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి సానబోయిన ఉపేందర్, మండల కమిటీ సభ్యులు ఎరుకల నాగరాజు, నూకల గిరి ప్రసాద్ రెడ్డి, సానబోయిన శ్రీశైలం, ఆవిరి మల్లయ్య ఎల్లుట్ల లింగయ్య, నవిల వెంకన్న, నవిల లింగయ్య, నవిల మధుసూదన్, షేక్ జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : దేశంలో లౌకిక విలువల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. శుక్రవారం సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా లింగాలలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రణపంగ బుచ్చిరాములు, ఎస్‌కే అబ్రు, లొడంగి మధు, రణపంగ అనిల్, సుజాత, శ్రీను, ప్రేమ్, వెంకట్ పాల్గొన్నారు.

నూతనకల్ : సీతారాం ఏచూరి ఆశయ సాధన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో ఏచూరి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొజ్జ శ్రీనివాస్, తొట్ల లింగయ్య, తొట్ల పద్మ, కూసు సైదులు, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర ఉప్పల్‌రెడ్డి, తొట్ల శేఖర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.


ఆత్మకూర్(ఎస్) : ఏపూరులో..


పెన్‌పహాడ్ : లింగాలలో..


నూతనకల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

విగ్రహాల ఏర్పాటుకు స్థల పరిశీలన

అర్వపల్లి : కోడూరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు శుక్రవారం స్థల పరిశీలన చేశారు. కాగా బిక్కి మల్లయ్య, రవీందర్, దేశగాని గోపయ్యల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు విగ్రహాల ఏర్పాటుకు స్థలాన్ని ఇస్తామని ప్రకటించారు. ఇంకా దాతలు ముందుకు రావాలని డాక్టర్ దేశగాని పాపయ్యగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

అర్వపల్లి : ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంక్‌లు ముఖ్య పాత్ర పోషిస్తాయని భారతీయ స్టేట్ బ్యాంక్ జిల్లా రీజనల్ మేనేజర్ బి.అనిల్‌కుమార్ చెప్పారు. జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ ఆధ్వర్యంలో కోడూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పొదుపు ఖాతాదారులు తమ ఖాతాలకు ఈ–కేవైసీ నమోదు చేయించుకోవాలని సూచించారు. అలాగే పంట రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ బదావత్ రామకృష్ణ, సీఎస్‌పీలు బిక్కి రమేష్, తాడూరి రామకోటి, నూకల మల్లికార్జున్, ఎం.ఉపేందర్, సీహెచ్.వెంకన్న, నర్సింహాచారి, ఎఫ్‌ఓఎస్‌లు విజయ్, రాజశేఖర్, వెంకటేష్, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

నాగారం : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని విమర్శిస్తే సహించేదిలేదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా బీఆర్‌ఎస్ నాయకులను విమర్శించడం హేయమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే మందుల సామేల్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కహామీని అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ గుండగాని అంబయ్య, బీఆర్‌ఎస్ నాయకులు దోమల బాలమల్లు, కన్నెబోయిన మల్లేష్, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్‌కుమార్, చిప్పలపల్లి చిరంజీవి, కూరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించాలి

అర్వపల్లి : గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను గ్రామపాలన అధికారులు పరిష్కరించాలని తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్ కోరారు. శుక్రవారం గ్రామపాలన అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. కుంచమర్తి క్లస్టర్ జీపీఓగా మారం సంతోష్‌రెడ్డి, తిమ్మాపురంనకు బొజ్జ దేవేందర్, జాజిరెడ్డిగూడెంనకు వి.అజయ్, కాసర్లపహాడ్‌కు కొమ్ము మహేష్, కోడూరుకు ఎండీ షరీఫ్, కొమ్మాలకు కనుకు నర్సింహ, పర్సాయపల్లికి నకిరేకంటి సరిత నియమితులయ్యారు. ఈ సమావేశంలో గిర్దావర్లు జలేంధర్‌రావు, వెంకట్‌రెడ్డి, ప్రసన్న పాల్గొన్నారు.

పాసుపుస్తకం, ఆధార్ ఉంటేనే యూరియా

అర్వపల్లి : పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డుల జిరాక్స్‌లు ఉంటేనే యూరియా ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పెండోట గణేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని రైతులకు మాత్రమే యూరియా ఇస్తామని చెప్పారు. యూరియా గురించి రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సరిపడ యూరియాను తెప్పిస్తున్నట్లు పేర్కొన్నారు.